అందెశ్రీ సంతాపసభలో పాల్గొన్న కళాకారులు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర గీత రచయిత డాక్టర్ అందెశ్రీ సంతాపభ సభను శనివారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో కళాకారులు కొప్పర్తి సురేందర్, ముల్కల మురళీ, నల్లూరి కిష్టయ్య, వెల్తూరు పోశం, రామటెంకి రాజ తిరుపతి, సల్లూరి సత్యనారాయణ, గొడిసెల కృష్ణ, బీరుపురి శ్రీనివాస్, కొపత్తరి రవీందర్, శ్రావణ్‌కాసిపేట సంతోష్, నిరోషా పాల్గొన్నారు.

8న అయ్యప్ప స్వాముల మహా సంగమం

శ్రీరాంపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : వచ్చే నెల 8వ తేదీన అయ్యప్ప స్వాముల మహా సంగమం, మహాపడి పూజ నిర్వహించనున్నట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం ఒక ప్రకటనలో తెలిపారు. 8న కేరళకు చెందిన సంజీవ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ కాలనీలోని ప్రగతి మైదానంలో పూజలు ఉంటాయన్నారు. అయ్యప్ప స్వాములు విజయవంతం చేయాలని కోరారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీలపై చిత్తశుద్ధి లేదు

మంచిర్యాల క్రైం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను వంచిస్తున్నాయని, బీసీలపై చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం మంచిర్యాల ఐబీ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఒడ్డెపల్లి మనోహర్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నరెడ్ల శ్రీనివాస్, కె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జల సంరక్షణలో జిల్లా టాప్


భీమారం మండలంలో తవ్విన కందకం నిలిచిన వర్షపు నీరు

- భూగర్భ జలాలు పెంచేందుకు ప్రత్యేక ప్రణాళిక
- జాతీయ స్థాయిలో మూడో స్థానం కైవసం
- ప్రజలు, అధికారుల సమష్టి కృషితో అందలం
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్


రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జల సంరక్షణ పకడ్బంధీగా చేపట్టి, భూగర్భ జలాలు పెంపొందించడంలో జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించింది. అధికారులు, ప్రజల సమిష్టి కృషితో ప్రత్యేక ప్రణాళిక అమలు చేయగా, జాతీయ స్థాయిలో మూడో స్థానం సాధించింది. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడంలో చేపట్టిన చర్యలకుగాను కేంద్రం జల సంరక్షణ కింద జారీ చేసిన అవార్డుల్లో భాగంగా జల్ సంచయ్-జన్ భాగీదారి పురస్కారం జిల్లాకు దక్కింది. దేశంలోని దక్షిణ విభాగంలో జిల్లా మొదటి స్థానంలో నిలవడం విశేషం. ఈ మేరకు ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 18న కలెక్టర్ కుమార్ దీపక్, డీఆర్డీవో కిషన్ రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పురస్కారం అందుకున్నారు.

క్రమంగా పెరిగిన నీటి వినియోగం..

జిల్లాలోని 16 మండలాల్లో 2024-25 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి కృషి సంచాయ్ యోజన ద్వారా భూగర్భ జలాల పెంపు, నీటి సంరక్షణ కోసం 84,482 పనులు చేపట్టారు. 1970కు పూర్వం గ్రామాలు ప్రధానంగా సాంప్రదాయ నీటి వినియోగం కోసం బావులు, కుంటలు, నదీ జలాలపై ఆధారపడేవి. ఆ సమయంలో బోర్లు లేకపోవడం వల్ల భూగర్భ జలాల వెలికితీత తక్కువగా ఉండేది. వ్యవసాయం కోసం రైతులు ఎక్కువగా రుతుపవనాలు, సాంప్రదాయ నీటి కుంటలపై ఆధారపడేవారు. రెండు దశాబ్దాల అనంతరం బోర్‌వెల్ డ్రిల్లింగ్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం వ్యవసాయ పనులకు ప్రధాన నీటి వనరుగా మారింది. దీనికి తోడు పారిశ్రామిక అభివృద్ధి కూడా నీటి డిమాండ్‌ను క్రమంగా పెంచింది. అధిక నీటి వినయోగం వల్ల కాల క్రమంలో భూగర్భ జల స్థాయిల్లో మార్పులు ప్రారంభమయ్యాయి. మరో రెండు దశాబ్దాలు 1990-2010 మధ్య కాలంలో సింగరేణి కాలరీస్ విస్తృతమై ఓపెన్ కాస్ట్, భూగర్భ గనుల కార్యకలాపాలు, పారిశ్రామిక అభివృద్ధి


కోటపల్లి మండలంలో బోర్ రీచార్జ్ కోసం చేపట్టిన నిర్మాణం

కారణంగా జిల్లాలో భూగర్భ జలాలపై పెద్ద ప్రభావం చూపింది. ఈ కారణంగా జిల్లాలో భూగర్భ జలాలు కాల క్రమేణ తగ్గుముఖం పడుతుండటంతో వాటిని పెంచడానికి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టి, పకడ్బందీగా అమలుచేయడం సత్ఫలితాలను ఇచ్చింది.

కార్యక్రమం అమలు ఇలా....

భూగర్భ జలాల పెంపుకోసం నీటిపారుదల, భూగర్భ జల శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంతో సత్ఫలితాలను ఇచ్చింది. ముఖ్యంగా దండేపల్లి, లక్షెట్టిపేట, కాసిపేట, కోటపల్లి, మంచిర్యాల, బెల్లంపల్లి, మందమర్రి వంటి మండలాల్లో భూగర్భ జలాల స్థాయిలు..

(తరువాయి 7లో)

స్పష్టమైన లక్ష్యంతోనే సాధ్యపడింది..
కలెక్టర్ కుమార్ దీపక్



జల్ సంచాయ్-జన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో చేపట్టిన పనులకు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ అవార్డు అందుకోవడం సంతోషకరమైన విషయం. స్పష్టమైన లక్ష్యం, వివిధ శాఖల అధికారులు, రైతులు, ప్రజల సహకారంతో పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేశాం. నీటి కొరత ఎదుర్కొంటున్న ప్రాంతాల్లో వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భ జలాలను మెరుగు పరచడం జరిగింది. సమష్టిగా అంకితభావడంతో కూడిన సేవకుగాను అవార్డు లభించింది. ఇదే స్ఫూర్తితో జల్ సంచాయ్-జన్ భాగీదారి 2.0లోనూ జాతీయస్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందేందుకు ప్రణాళికబద్ధమైన ప్రయత్నాలు చేస్తాం.

ధాన్యం కోనుగోళ్లలో ఇబ్బందులు కలిగించొద్దు
సివిల్ స్లపయి జిల్లా అధికారి శ్రీ కళ


ఐకేపీ కోనుగోలు కేంద్రంలో రిజిష్టర్ పరిశీలిస్తున్న డీఎం శ్రీకళ, డీసీవో బ్రహ్మారావు

దండేపల్లి నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ధాన్యం కోనుగోళ్ల చేయాలని సివిల్ స్లపయ్ డిఎం శ్రీ కళ సూచించారు. మండలంలోని ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కోనుగోళ్లను శనివారం సివిల్ స్లపయ్ డీసీవో బ్రహ్మారావుతో కలిసి సందర్శించి కోనుగోలు తీరును పశీలించారు. ఈసందర్భంగా కోనుగోలు కేంద్రాల వద్ద రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాతనే నాణ్యమైన ధాన్యం కోనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. వరి కోనుగోలు సంబంధించిన రిజిష్టర్లులను తనిఖీ చేశారు. అనంతరం నిర్వహకులకు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో కోనుగోలు కేంద్రాల నిర్వహకులు, గ్రామైఖ్య సంఘాల లీడర్లు, పాల్గొన్నారు.

టీకాల ద్వారా వ్యాధులు దూరం

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పిల్లలకు టీకాలను వేయించడం ద్వారా 12 రకాల వ్యాధులు దూరమవుతాయని హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కంఠ సర్పి, కోరింత దగ్గు, ధనుర్వాతం, పోలియో, తట్టు, రూబెల్లా, క్షయ, హైపటైటీస్ బీ, మెనిన్జైటిస్, రోట వైరస్, డయేరియా, న్యూమోనియా, మెదడు వాయధుల నుంచి పిల్లలకు రక్షణ కల్పించడానికి వ్యాధి నిరోధక టీకాలను ఉపయోగ పడతాయన్నారు. ఈ కార్యక్ర మంలో సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, ఏఎన్ఎం స్వప్న, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు భరోసా సీఎం సహాయ నిధి

మందమర్రిటౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : బాధితులకు భరోసా సీఎం సహాయ నిధి అని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్‌లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద పలు వురికి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా లేని వారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయ నిధి పథకం అండగా నిలుస్తుం దన్నారు. రాష్ట్ర కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి ప్రత్యేక శ్రద్ధతో సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్నారని, వ్యాధి తీవ్రతను బట్టి ముందస్తు ఎల్‌వోసీలు అందజేస్తున్నారన్నారు. నాయకులు జావేద్‌ఖాన్, రమేష్, తిరుపతి, జీవన్, భద్రయ్య, మధుకర్, వెంకటేష్, సతీష్ పాల్గొన్నారు.

పొంతన లేని ఆర్టీసీ చార్జీలు

- దూరం ఒక్కటే , ధరల్లో వ్యత్యాసం
- డిపోకు ఒక టికెట్ రేటు

లక్షెట్టిపేట, నవంబరు, 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్టీసీలో పొంతన లేని టికెట్టు చార్జీలతో ప్రయాణికులు తంటాలు పడుతున్నారు. దూరం ఒక్కటే అయినా టికెట్ల ధరలో మాత్రం చాలా వ్యత్యాసం ఉంటోంది. ఒక్కో డిపోలో ఒక్కో రేటు ఉండటంతో ప్రయాణికులకు ఏమీ అర్థం కాకుండా పోతోంది. కండక్టర్ ను ఇదేంటని ప్రశ్నిస్తే మాడిపోలో ఇదే రేటు ఉంటుంది వేరే డిపోలో ఎలా ఉందో తమకు తెలియదని సమాధానం చెబుతున్నారు. ఇటీవల దండేపల్లి మండలం మేదరిపేట నుంచి ఆదిలాబాద్ వెళ్తున్న బస్సులో ఒక ప్రయాణికుడు ఎక్కి రూ.160 చెల్లించి టికెట్టు తీసుకున్నాడు. తిరుగు ప్రయాణంలో ఆది లాబాద్ నుంచి మేదరిపేటకు మరో కండక్టర్ రూ.170 టికెట్టు ధర తీసుకోవ డంతో ప్రయాణికుడు కంగుతిన్నాడు. పది రూపాయలు ఎక్కువనా ఇదేంటి సార్ అని ప్రశ్నిస్తే తనకేం తెలియదు కంప్యూటర్‌లో అంతే ఉందని సదరు కండక్టర్ సమాధానం. శనివారం నిర్మల్ డిపోకు చెందిన సెమీ డీలక్స్ బస్సులో ఒక ప్రయాణికుడు రూ.50 చెల్లించి టికెట్టు తీసుకుని లక్షెట్టిపేట నుంచి మంచి ర్యాలకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో జగిత్యాల డిపోకు చెందిన సాధారణ ఎక్స్‌ప్రెస్ బస్సు ఎక్కాడు. అందులో టికెట్టు ధర రూ.60చెల్లించాలని చెప్పడంతో సెమీ డీలక్స్‌కు 50 ఏంటి, ఎక్స్‌ప్రెస్‌కు 60రూపాయలు ఏంటి అని జగిత్యాల డిపోకు చెందిన కండక్టర్‌ను అడిగితే తెలియదని సమాధానం. ఆర్టీసీ బస్సు ధరల్లో ఇదే వ్యత్యాసం అని ప్రయాణికులు ఆశ్చర్యపోతున్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారిస్తాం..
సీపీ అంబర్ కిషోర్ ఝా


బ్లాక్ స్పాట్లను గుర్తిస్తున్న సీపీ, సిబ్బంది

హాజీపూర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాద రహిత ప్రాంతం లక్ష్యంగా పోలీస్ శాఖ, అన్ని శాఖలను సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శనివారం ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ వేంపల్లి -ముల్కల బ్రిడ్జి, గుడిపేట వద్ద ఉన్న బ్రిడ్జి, ఇతర ప్రాంతాలలో ఆర్‌బి శాఖ, ఎక్సైజ్, ఆర్టీవో, హైవే ఇంజనీర్ అధికారులు వీరితో పాటు గ్రామ రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యుల సమన్వయంతో కలిసి పర్యటించి గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన బ్లాక్ స్పాట్‌లను స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ అశోక్ కుమార్, రోడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా పిన్నింటి రఘునాథ్‌రెడ్డి

మంచిర్యాల,నవంబరు22(ఆంధ్రజ్యోతి): డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సీనియర్ నాయకుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి నియమితులయ్యారు. శనివారం సాయంత్రం ఆలిండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కేసీ వేణుగోపాల్ విడుదల చేసిన డీసీసీ అధ్యక్షుల జాబితాలో రఘునాథ్‌రెడ్డికి చోటు దక్కింది. రఘునాథ్ రెడ్డి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పీసీసీ మెంబరుగా కొనసాగుతున్నారు. ఆయన ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్‌గా సైతం సేవలందించారు. రఘునాథ్‌రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ యూత్ జిల్లా అధ్యక్షులుగా ఏడేళ్లు, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా ఐదేళ్లు, పీసీసీ కార్యదర్శిగా ఏడేళ్లు, నాగర్‌కర్నూల్ పార్లమెంటు కోఆర్డినేటరుగా పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. మంత్రి, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేకా నందకు సన్నిహితుడిగా పేరు ఉండడంతో డీసీసీ పదవి ఆయనను వరించింది.



29 మంది దరఖాస్తు...

డీసీసీ పదవి కోసం జిల్లాలో విపరీతమైన పోటి నెలకొంది. ప్రస్తుత అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ రెండు దఫాలుగా డీసీసీ పదవిని అలంకరించగా మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కూడ పదవిని ఆశించారు. ఆయనతో పాటు బెల్లంపల్లి నియోజక వర్గానికి చెందిన కారుకూరి రాంచందర్, మంచిర్యాల నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేతలు కేవీ ప్రతాప్, సిరిపురం రాజేశ్, గడ్డం త్రిమూర్తి, డాక్టర్ నీలకంఠేశ్వర్‌గౌడ్, వం గల దయానంద్, ముత్తినేని రవికుమార్ సైతం పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి పరిధిలో మొత్తం 29 మంది దరఖాస్తు చేసుకున్నారు.

పురాణంకు 'చెక్' పెట్టేందుకేనా...?

చెన్నూర్ నియోజకవర్గం నుంచి డీసీసీ పదవికి పోటీ పడి భంగపడ్డవారిలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ ప్రముఖంగా ఉన్నారు. ఆయన బీఆర్ఎస్ పార్టీలో ఉండగా 12ఏళ్ల పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. టీడీపీ హయాంలో తెలుగు యువత జిల్లా అధ్యక్షులుగా, టీఆర్ఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, స్టేట్ సెక్రటరిగా పని చేశారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా సేవలందించారు. అత్యంత అనుభవం గల పురాణంకు డీసీసీ పదవి దక్కితే మంత్రి వివేక్‌కు కొరకరాని కొయ్యగా మారతారనే ప్రచారం సైతం ఉండడంతో ఆయనకు కావాలనే చెక్‌పెట్టినట్లు కాంగ్రెస్ శ్రేణులు చర్చించుకుంటున్నారు.

డిసెంబరు 10న వ్యాపార కమిటీ ఎన్నికలు
4 వరకు నామినేషన్లు

మందమర్రిటౌన్, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): మందమర్రి పట్టణ వ్యాపార కమిటీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియను మొదలు పెట్టామని ఎన్నికల కమిటీ నాయకులు మహేందర్ రెడ్డి, రొడ్డ మోహన్, బి. శ్రీనివాస్‌లు పేర్కొన్నా రు. శనివారం ఎన్నికల కోసం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 10న ఎన్నికల నిర్వహిస్తున్నామని తెలిపారు. డిసెంబరు 1 నుంచి 4 వరకు నామినేషన్లు వేయవచ్చునని, 5న ఉప సంహరణ ఉంటుందన్నారు. ఎన్నికల కాలపరిమితి రెండు సంవత్సరాలు అని గతంలో 2022లో చివరి సారి ఎన్నికలు జరిగాయని ఎన్నికల కాల పరిమితి ముగిసి సంవత్సరానికిపైగా వస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వ్యాపారుల అభిప్రాయం మేరకు ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. పోటీదారులు 8వ తేదీ వరకు ప్రచారం చేసుకోవచ్చునని తెలిపారు. ఎన్నికల నియమనిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు కూడా ఉంటాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి వ్యాపారస్తులు పూర్తిగా సహకరించాలని ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ఈసమావేశంలో మోహన్, తదితరలు పాల్గొన్నారు.

మహిళా అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్


ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

జన్నారం, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతు వేదికలలో మహిళలకు ప్రభుత్వం ద్వారా అందించిన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధికారత కోసం కృషి చేస్తుందన్నారు. మహిళల కోసం చేపట్టిన ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు, కల్యాణలక్ష్మీ కాకుండా పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామన్నారు. ఆరు గ్యారంటీల్లో అమలు పరిచేందుకు పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఎఎంసీ ఛైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఐకేపీ ఏపీఎం లలితాకుమారి, డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్, మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీ, నాయకులు ఫసియుల్లా, మాణిక్యం, ముత్యం సతీష్, దుమ్మల రమేశ్, వెంకటరాజం, ఇంధయ్య, మోహన్‌రెడ్డి, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

జైపూర్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాల్లో భాగంగా మండలంలో ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఐకేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మహిళ సంఘాలకు ప్రభుత్వం పంపిణీ చీరలను డీఆర్‌డీవో కిషన్ పంపిణీ చేశారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేస్తుందన్నారు. మహిళల స్వయం సమృద్ధికి, ఆత్మ విశ్వాసం పెంపు కోసం మహిళాశక్తి పథకం ఉపయోగకరంగా మారిందన్నారు. ప్రతీ అర్హులకు చీరలు చేరేలా ప్రత్యేక పర్యవేక్షణతో పంపిణీ ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఫయాజ్, మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సర్వే సాకుతో ఎన్నాళ్లు..

- మోకాపై ఒకరు ..రికార్డుల్లో మరొకరు..
- ఇష్టారీతిన వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ
- ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయ్యేదెప్పుడో...

7

ఆదివాసీల అస్థిత్వం కోసం పోరుబాట

నేడు ఉట్నూరులో భారీ బహిరంగ సభ


ఆందోళన చేస్తున్న ఆదివాసీ సంఘాలు (ఫైల్)

కాసిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలోకి పొరుగు రాష్ట్రాల నుంచి వలస లంబాడాల చొరబాట్లు ఆదివాసీల అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మార్చాయి. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలతో పాటు అస్థిత్వ మూ లాలపై వలస లంబాడాల దాడుల వల్ల వారి ఉనికి ప్రమాదంలోకి నెట్టబడింది. రాష్ట్రంలోకి అసంఖ్యాకంగా వచ్చి చేరుతున్న వలస లంబాడాలకు ఎస్టీ హోదా ఇవ్వ కుం డా నిరోధించాలని ఆదివాసీ సంఘాలు మూడు దశాబ్దాలుగా అనేక రూపాల్లో ఉద్యమాలు చేస్తున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వాలు రాజకీయ లబ్ది కోసం లంబాడాలను అక్కున చేర్చుకుని ఆదివాసీలను అనాథాలుగా మిగుల్చుతున్నారు. న్యాయమైన హక్కుల సాధన కోసం ఆదివాసీలు నేడు ఉట్నూరు కేంద్రంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

ఆదివాసీ ప్రాంతాలకు స్వయం పాలన రావాలి
మైపతి అరుణ్‌కుమార్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు



ఆదివాసీ గూడాలకు వలస వచ్చిన లంబాడాలను తొలగించి ఆదివాసీ ప్రాంతాలకు స్వయం పాలన కలిపించాలి. స్వ రాష్ట్రంలో ఆంధ్ర వలస వాదులు తెలంగాణ బతుకులను దోచుకుంటున్నా రని పోరాటాలు చేసిన ప్రజలు నేడు పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా వలస వచ్చిన లంబాడాలు ఆదివాసీల హక్కులను దో చుకుంటున్నారు. హక్కుల సాధన కోసం ఆదివాసీ సంఘాలు చేసే ధర్మ యుద్ధంలో అందరు కలిసి నడవాలి.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల క్రైం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల జీతభత్యాలు వెంటనే ఇప్పించాలని,రెండు నెలలు అయినప్పటికి జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. 60 సంవత్సరాలు పైబడిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని డిమాండ్‌చేశారు. జిల్లా కలెక్టర్‌కు సీడీఎంఏ మాట్లాడి ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ సంపత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, శ్యాంకుమార్, చిప్పకుర్తి లింగయ్య, గడ్డం రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కాగజ్‌నగర్, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): భరోసా కేంద్రాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఇన్‌చార్జి మహిళ ఎస్సై తిరుమల అన్నారు. కాగజ్‌నగర్ కస్తూర్బా, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా సంప్రదించవచ్చన్నారు. బాలికల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో షీ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలు తరలిరావాలి

సిర్పూర్(యు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లో ఆదివారం నిర్వహించే ఆదివాసీల ధర్మ యుద్ధం కార్యక్రమానికి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోయపూన్నేం గోండి ధర్మ రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం ఆనంద్‌రావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కుమ్ర బీంరావులు కోరారు. మండల కేంద్రంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే ప్రధానమైన డిమాండ్‌తో ఆదివాసీల ధర్మ యుద్ధం కార్యక్రమం ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఉట్నూర్ ఎంపీడీవో మైదానంలో ఏర్పాటు చేశామని తెలిపారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు

లింగాపూర్, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): లింగాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ, ఎల్లాపట్టార్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల రిజేర్వేషన్లు లక్కీడ్రా ద్వారా ఖరారు చేశామని ఎంపీడీవో రాంచందర్ తెలిపారు. మండల కేంద్రంలోని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాదవ్ లోకేందర్, బీఆర్‌ఎస్ నాయకులు లక్క్యానాయక్, కిషన్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు/సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు, సిర్పూర్(టి) మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఎంపీడీవోలు ప్రవీణ్‌కుమార్, సత్యనారాయణలు శనివారం లాటరీ పద్ధతిలో వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, నాయకులుపాల్గొన్నారు.

చలికాలం జరభద్రం



- జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులకు దూరం
- చిన్నారులపై శ్రద్ధ వహించాలి



చింతలమానేపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): చలికాలంలో వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. చలికాలంలో జలుబు, దగ్గు, కాస్త ఎక్కువ. ఎందుకంటే వీటికి కారణమయ్యే వైరస్‌లు చల్లటి వాతావారణంలో తేలికగా, వేగంగా వృద్ధి చెందుతాయి. వ్యాపిస్తాయి. జాగ్రత్తలు పాటించకుంటే చిన్న పాటిగా వచ్చే రోగాలు కూడా ప్రాణాలకే ముప్పు తెస్తాయి. ఉదయం వాకింగ్, జాగింగ్‌లకు వెళ్తే చర్మం పొడి బారి బిగుతుగా మారే అవకాశం ఉంటుంది. కాళ్లు పగుళ్లు, పెదాలు తడారడం లాంటి సమస్యలు వస్తాయి. ఉబ్బసం, ఆయాసం, గుండె జబ్బులు కలిగే అవకాశం ఉంది. చలి కాలంలో వివిధ రుగ్మతలు ఉన్న వారు జాగ్రత్తలు పాటిస్తే చలికూడా హాయిగానే ఉంటుంది.

చలి మంటలు..

చలి కాలం అనగానే తెల్లవారు జామునే ఆరుబయట మంటలు వేసుకోవడం అలవాటు. మంటలు వేసుకొనే సమయంలో చిన్నారులను దగ్గర వెళ్లకుండా చూసుకోవాలి. మహిళలు చీర కొంగులను జాగ్రత్తగా పరిశీలించు కోవాలి. చలి కాలంలో అస్తమా వ్యాధి బారిన పడిన వారు నిత్యం వాడే మందులను సిద్ధంగా ఉంచుకోవాలి. సిగరెట్ అలవాటు ఉన్నవారు మానేయాలి. దుమ్మూ దూళీ పనులకు దూరంగా ఉండాలి. చల్లని గాలిలో ఎక్కువగా తిరుగవద్దు. శ్వాస నాళాలు మూసుకోకుండా డాక్టర్ సలహా మేరకు మందులు వాడాలి. ఇన్‌హేలర్, నెబులైజర్ వంటి వాటిని వాడితే మంచి పలితం ఉంటుంది. ముక్కు భాగంలో ఇన్‌ఫెక్షన్ ఎక్కువై, తెమడ పేరుకుపోయి ఇబ్బంది పడే వారు సిరప్‌లు వాడాలి. చలికాలంలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు హెల్మెట్ తప్పని సరిగా ఉపయోగించాలి. స్వెట్టర్ ధరించాలి.

గుండె జబ్బు ఉన్నవారు..

చలి కాలంలో గుండె జబ్బు ఉన్నవారు గుండె ఆపరేషన్ చేయించుకున్నవారు వాకింగ్ చేయవద్దు. చలిలో ఎక్కువగా తిరుగడం వల్ల రక్త నాళాలు సంకోచించి గుండెకు సంబంధిత సమస్యలు వచ్చే ఆస్కారం ఉంది. బీపీ, షుగర్ ఉన్నవారు కూడా ఈ జాగ్రత్తలు పాటించాలి. ఉన్న ఫలంగా చాతిలో నొప్పి, నడవలేక పోవడం, చెమటలు పట్టడం వంటి సమస్యలు వచ్చినప్పుడు డాక్టర్లను సంప్రదించాలి. చిన్నారులకు జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చలి నుంచి రక్షణ కోసం స్వెట్టర్లను వేయాలి. వేడి నీటితో స్నానం చేయించాలి. ప్రయాణాలు తగ్గించు కోవడం మంచిది. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. ఆహారంలో ఆకు కూరలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. సీతాఫలాలు, ఇస్‌క్రీమ్‌లు, చాక్లెట్లు ఎట్టి పరిస్థితుల్లో తినిపించకూడదు.

పాదాలు పగిలితే..

పాదాలు పగిలితే ఉప్పు నీరు కలిపిన గోరు వెచ్చని నీటిలో పాదాలను 10 నిమిషాలు ఉంచాలి. ప్రతీ రోజూ పడుకునే ముందు ఇలా చేస్తే ఫలితం ఉంటుంది. నీటిలో ఉంచిన తర్వాత సబ్బుతో శుభ్రపరుచుకొని పొడి గుడ్డతో తుడవాలి. పగిలిన చోట మాయిశ్చరైజ్ క్రీమ్ రాయాలి. విటమిన్-ఈ క్రీమ్ రాస్తే మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులు డాక్టర్లను తప్పని సరిగా సంప్రదించాలి. ఉన్ని దుస్తులు, గ్లిజరిన్ సబ్బులు వాడడం వల్ల చలి కాలంలో ప్రతీ ఒక్కరికి ఉపయోగకరంగా ఉంటుంది.

అకౌంట్ నుంచి డబ్బు మాయం



సైబర్ క్రైం మోసానికి గురైన ముత్యం సతీష్

జన్నారం, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): బ్యాంకు ఖాతా నుంచి రూ.లక్ష 34వేలు మా యమైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. బాధితుడు ముత్యం సతీష్ స్థానిక ఏఆర్‌ఎస్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నాడు. తన అకౌంట్‌లో లక్ష10 వేలు డెబిట్ అయ్యాయని మెస్సేజ్ రావడంతో వెంటనే బ్యాంక్‌కు వెళ్లి పరిశీలించే లోగా మరో 24వేల500 లు అకౌంట్ నుంచి మాయమయ్యాయి. వెంటనే బ్యాంక్ అధికారులకు సమాచారం ఇచ్చి స్థానిక పోలీసు స్టేషన్‌లో సైబర్ క్రైం కేసు కింద ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

డబ్బుల కోసం కొడుకుపై గొడ్డలితో దాడి

రెబ్బెన, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండల కేంద్రంలో తన అవసరాలకు కొడుకు డబ్బులు ఇవ్వడం లేదని శుక్రవారం రాత్రి తండ్రి కొడుకుపై గొడ్డలితో దాడి చేశాడు. ఎస్సై వెంకటకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. రెబ్బెన మండల కేంద్రానికి చెందిన అజ్మీరా కిషన్ రెబ్బెన గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. అయితే కిషన్ పని చేయగా వచ్చే జీతంలో నుంచి కొన్ని డబ్బులు తనకు ఇవ్వాలని కొన్ని రోజులుగా కిషన్ తండ్రి శంకర్ నాయక్ కొడుకుతో గొడవ పడి పడుతూ వేధిస్తున్నాడు. ఇదే విషయంపై పలు మార్లు శంకర్‌నాయక్ తన కొడుకుతో పాటు కోడలు అయిన సోనియాలను దుర్భాషలాడుతూ కొట్టారు. అయితే ప్రతి నెల క్రమం తప్పకుండా జీతం రాని కారణంగా కిషన్ జీతంలో నుంచి డబ్బులు ఇవ్వడం లేదని కక్ష పెట్టుకుని శంకర్‌నాయక్ శుక్రవారం రాత్రి కిషన్ భోజనం చేస్తున్న సమయంలో నా ఆస్తిలో నుంచి ఒక రూపాయి కూడా ఇవ్వను అంటూ గొడవకు దిగాడు. దీంతో కిషన్ తల్లి సావిత్రిబాయి కలుగ చేసుకుని వరించింది. తీవ్ర కోపోద్రిక్తుడైన శంకర్‌నాయక్ ఇంట్లో నుంచి గొడ్డలి తీసుకు వచ్చి కిషన్ మెడపై దాడి చేశాడు. గొగ్గలి గాటుకి తీవ్ర గాయాలు కాగా అతని భార్యతో పాటు పాటు తల్లి కేకలు వేయడంతో చుట్టు పక్కల వారు వచ్చి కిషన్‌ను రెబ్బెన పీహెచ్‌సీకి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలలోని ఓప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాధితుడి భార్య సోనియా ఫిర్యాదు మేకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. శనివారం శంకర్‌నాక్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.

కేంద్రం లేబర్ కోడ్‌లు అమలు చేయడం సరికాదు



కాగజ్‌నగర్‌లో నిరసన తెలియజేస్తున్న నాయకులు

కాగజ్‌నగర్ టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌ల అమలు సరికాదని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తాలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుతం వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తి పరమైన భద్రతా, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్‌లను అమలు చేయాలని చూస్తోందన్నారు. నవంబరు 21 నుంచి అమలు చేయాలని నిర్ణయం తీసుకుందన్నారు. నవంబరు 13న ఢిల్లీలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కోడ్‌లకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన కేంద్రం ఖాతరు చేయలేదన్నారు. 4 లేబర్ కోడ్‌ల అమలును వెంటనే నిలిపివేయని పక్షంలో రాష్ట్రంలోని కార్మికులంతా ఐక్య పోరాటాలను సిద్ధం అవుతామని హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, నాయకులు సంజీవ్, రమేష్, మల్లేష్, తిరుపతి, సువర్ణ, సరిత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

ఓసీపీలో పర్యటించి..సమస్యలు తెలుసుకుని..



కార్మికులతో మాట్లాడుతున్న నాయకులు

రెబ్బెన, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియాలోని ఖైరిగూడ ఓసీపీ ఫిట్ కార్యదర్శి భాస్కర్‌చారి ఆధ్వర్యంలో ఓసీపీ కార్మికుల సమస్యలను తెలుసుకోవడానికి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ప్రకాష్‌రావులు కార్మికులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈపీ ఆపరేటర్ టెస్ట నిర్వహించడం జరిగిందని వాస్తవాసంగా నిబంధనల ప్రకారం ఎవరైతే టెస్టుకు అటెండ్ అయ్యారో వారికి ఆన్ డ్యూటీగా పరిగణించాలని అన్నారు. కాని ఉత్పత్తి లేదనే సాకుతో వారితో డ్యూటీ చేయించారని అన్నారు., వారికి ఓటీ గాని మస్టర్ ఇవ్వమని కోరడం జరిగింది. పంప్ ఆపరేటర్ ప్రమోషన్ సాప్ ఆధారంగా పరిగణలోకి తీసుకుని త్వరగా ప్రమోషన్ ఇవ్వాలని, క్యాంటీన్ భోజనం రూ.15 నుంచి రూ.20 అందంచాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్‌రావు, రాజేశం, వెంకటేష్, వామకుమార్, ప్రభాకర్, స్వామి, స్వామిభాస్కర్, రమేష్, మునీర్ పాషా, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు గూడు కల్పించడమే లక్ష్యం

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పేదలకు గూడు కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో ఆసిఫాబాద్ ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని పీవీటీజీ లబ్ధిదారులకు పీఎం జన్‌మన్ కింద ఇళ్ల మంజూరు పత్రాలను కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి అందజేశారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయనకు జిల్లా కలెక్టర్ పుష్పగు చ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పీఎం జన్‌మన్ ద్వారా ప్రతి పేద గిరిజనులకు ఇళ్లు అందించడమే లక్ష్యమన్నారు. ప్రస్తుతం విడతలో ఇళ్లు రాని వారికి భవిష్యత్‌లో అందించనున్నామని చెప్పారు. పీవీటీ జీల అభివృ ద్ధికి వారి వారి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇప్పటికే మల్టీ పర్పస్ సెంటర్లను ఏర్పాటు చేశామని వివరించారు. వీటిలో అంగన్‌వాడీ, హెల్త్ సెంటర్, కమ్యూనిటీ హాల్, లైబ్రరీ లాంటి సేవలన్ని ఒకే చోట లభిస్తున్నాయని అన్నారు. పేద గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అంతకు ముందు కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జిల్లాలో 2,169 ఇళ్లు మంజూరు అయ్యాని తెలిపారు. వీటిలో అత్యధికంగా ఆసిఫాబాద్, తిర్యాణి మండలాలకు మంజూరైనట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలలో సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి కావాల్సి అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ మండలంలో 543 ప్రతిపాదనలు పంపించామని 449 మంజూరయ్యాని చెప్పారు. మిగితావి మంజూరుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ ప్రకాష్, డీఈ వేణుగోపాల్, పీఏసీఎస్ చైర్మన్ అలీబీన్ అహ్మద్, మాజీ జడ్పీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్ పాల్గొన్నారు.

తిర్యాణి, (ఆంధ్రజ్యోతి): ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, ఎంపీ గోడం నగేష్ అన్నారు. తిర్యాణి మండలంలోని సుంగాపూర్ గ్రామ పంచాయతీలో పీవీటీజీ లబ్ధిదారులకు పీఎం జన్‌మన్ కింద నిర్వహించి ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలానికి వచ్చిన ఆయనకు పార్టీ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, నాయకులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. సుంగాపూరలోని కోలాం గిరిజనుల ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం తిర్యాణి ఎంపీడీవో వేముల మల్లేష్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో నిర్వహించి సమావేశానికి హాజరై లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, హౌసింగ్ పీడీ ప్రకాష్, డీఈ వేణుగోపాల్, తహసీల్దార్ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, బీజేపీ నాయకులు విజయ్, జగదీష్, శ్రీదేవి, చంద్రశేఖర్, కమల, గుణవంతరావు, సొల్లు లక్ష్మి, వెంకటేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించు కొని ముందుకు సాగితే తప్పకుండా విజయం సాధిస్తారని కాగజ్‌నగర్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ పంకజ్ పాల్, మంచిర్యాల ఆడిట్ ఆఫీసర్ కె.అరవింద్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం కెరీర్ గైడెన్స్ అవర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేశ్వర్, ఉపాధ్యాయులు మల్లేష్, శ్రీవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్పత్తి లక్ష్యాలను వేగవంతం చేయాలి



వివరాలు తెలుసుకుంటున్న ఈఅండ్‌ఎం తిరుమల్‌రావు

మందమర్రిటౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఏరియాల వారీగా నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను వేగవంతం చేయాలని, అదనపు ఉత్పత్తితోనే అభివృద్ధి సాధ్యమని సింగరేణి డైరెక్టర్ ఈఅండ్‌ఎం తిరుమల్‌రావు తెలిపారు. మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపీని సందర్శించారు. జీఎం రాధాకృష్ణతో కలిసి ఓబీ ప్లాంట్‌ను శనివారం పరిశీలించారు. పీవోబీ స్టోరేజీ యార్డును సందర్శించి దాని పని విధానాన్ని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పట్టణంలోని మోడల్ స్కూల్ వద్ద గల 28 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి భవిష్యత్‌లో ఆయా రంగాల్లో విస్తరించేందుకు సింగరేణి సీఎండీ బలరాం ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఏటా ఉద్యోగులు నిర్ధేశించిన లక్ష్యాలను సాధిస్తూ సంస్థను లాభాల దిశగా నడిపిస్తున్నారన్నారు. ప్రమాద రహిత ఉత్పత్తి కోసం పనిచేయాలని సూచించారు.. రక్షణ సూత్రాలు పాటిస్తూ ఉత్పత్తి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా డైరెక్టర్‌ను జీఎం, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం లలిత్ ప్రసాద్, కేకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ఈఅండ్‌ఎం బాలాజీభగవతి, ఎస్టీపీపీ ఏజీఎం శ్రీనివాస్, కేకే ఓసీపీ ఈఅండ్‌ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా నిరసనలు

మందమర్రిటౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఆ కోడ్‌ల అమలుకు వ్యతిరేకంగా శనివారం మందమర్రి ఏరియాలో అన్ని గనుల డిపార్టుమెంట్ల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. ఉద్యోగులకు నల్లబ్యాడ్జీలను పెట్టి నిరసన వ్యక్తం చేశారు ఈసందర్భంగా సీఐటీయూ బ్రాంచి సెక్రటరీ ఎస్. వెంకటస్వామి, అల్లిరాజేందర్‌లు మాట్లాడుతూ కార్మిక చట్టాలను నాలుగుకోడ్‌లుగా మార్చి వాటిని అమలు చేయడమంటే సింగరేణిలో ఉద్యోగ హక్కులను కాలరాయడమే అని అన్నారు. ఈ కోడ్‌ల వల్ల ఉద్యోగ భద్రత ఉండదని తెలిపారు. పరద్దు చేయకపోతే సింగరేణిలో రానున్న రోజుల్లో కార్మిక సంఘాలు కూడ ఏమి చేయలేని పరిస్థితులు నెలకొంటాయని తెలిపారు. తాము చేసే పోరాటాలకు ఉద్యోగులు అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట స్వామి, దెబ్బటి తిరుపతి, నాగవెల్లి శ్రీధర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌సీసీడబ్ల్యూ-ఐఎఫ్‌టీ యూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి బ్రహ్మానందం డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ కాలనీలో లేబర్ కోడ్ల ప్రతులను దహనం చేసి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఉపాధి భద్రత, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అందుకు వ్యతిరేకంగా లేబర్ కోడ్లను అమల్లోకి తేవడం సరికాదన్నారు. వీటిని వెంటనే విరమించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి రెడ్డి, బండారి రాజు, అప్పారావు, సుధాకర్, శంకర్, రాము, రాంబాబు, సమ్మయ్య, సుప్రియ, సత్య, శారద, కవిత, మల్లేశ్వరి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



కేకే5 గని వద్ద నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

కార్మికులు వ్యతిరేకించాలి

శ్రీరాంపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తీసుకువచ్చిన లేబర్ కోడ్లను కార్మికులు వ్యతిరేకించాలని ఏఐఎఫ్‌టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల పోచమల్లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. అన్ని కార్మిక సంఘాలు వ్యతిరేకించినా బలవంతంగా రుద్దే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు.. కార్పొరేట్ శక్తుల ప్రయో జనాలు కాపాడేందుకే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.

నల్ల చట్టాలు వద్దే వద్దు : టీఎస్‌యూఎస్

శ్రీరాంపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం శనివారం నుంచి అమల్లోకి తెచ్చిన నల్ల చట్టాలు వద్దే వద్దని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం (టీఎస్‌యూఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ సీరటి రాజన్న, రాష్ట్ర నాయకుడు సమ్మ రాజయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు లేబర్ కోడ్లు బ్రిటీష్ కాలం నాటివిగా అభివర్ణించారు. వాటి ప్రయోగంతో కార్మికులు యజమానులకు ఊడిగం చేసే అవకాశాలు ఏర్పడుతాయని పేర్కొన్నారు. సదరు చట్టాలను అమలు చేసేందుకు గత ఐదేళ్లగా కేంద్రం చేస్తున్న ప్రయత్నాలను అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు తిప్పి కొట్టారని తెలిపారు. అయినా కార్మికుల అభిష్టానికి వ్యతిరేకంగా, కార్మిక సంఘాలను సంప్రదించకుండా చట్టాలు అమలు చేయడం దారుణని పేర్కొన్నాకు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలను కాపాడేందుకే ఈ కోడ్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఇలాంటి చట్టాలను వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. కార్మికులకు ఉపయోగపడేలా చట్టాలు తీసుకొచ్చామని కేంద్రం చెప్పడం సరికాదని తెలిపారు. ఇలాంటి చట్టాలతో కార్మికులకు ప్రయోజనం లేదని, విరమించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

రైతులు పత్తి అరబెట్టి తీసుకురావాలి

ఆసిఫాబాద్, నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): రైతులు పండించిన పత్తిని ఇంటి వదనే ఆరబెట్టుకొని ఎండిన తరువాత సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని 12 శాతం కంటే తేమ అధికంగ ఆఉంటే సీసీఐ ఎట్టి పరిస్థితుల్లో పత్తిని కొనుగోలు చేయదని జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వారికి దగ్గరలోని జిన్నింగ్ మిల్లులో సీసీఐ నిబంధనల ప్రకారం ముందస్తుగా కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ చేసుకున్న తేదీ ఎంచుకున్న జిన్నింగ్ మిల్లుకు వెళ్లి పత్తిని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.8110 పొందాలని సూచించారు.

ఝల్కారీ బాయికి ఘన నివాళి

వాంకిడి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఝాన్సీ రాణి ముఖ్య సలహాదారు ఝల్కారీ బాయి జయంతిని పురస్కరిం చుకుని శనివారం పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు ఆమె ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చరిత్ర మరిచిన వీరనారి ఝల్కారీ బాయి అని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రోషన్, శ్యాంరావు, నాగసేన్, రమేష్, భీంరావు, మనోజ్, కమలాకర్, నూతన్, శంకర్, పెంటు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాండూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) :తాండూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

రిటైర్డు తహసీల్దార్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు


చెన్నూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) :రిటైర్డు తహసీల్దార్ నీయజుద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ చెన్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నియజుద్దీన్ ఆస్తి పన్ను బకాయిలు చెల్లించడం లేదని, పన్నులు చెల్లించాలని మౌఖికంగా చాలాసార్లు విన్నవించినా కూడా చెల్లించలేదన్నారు. ఆస్తి పన్నులు చెల్లించనని దురుసుగా ప్రవర్తిస్తూ తనపై ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని మున్సిపల్ కమీషనర్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. రిటైర్డు తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మున్సిపల్ కమీషనర్ తెలిపారు.

ఘనంగా సత్యసాయి శతజయంతి వేడుకలు

కాసిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సత్యసాయి శత జయంతి వేడుకలను శనివారం కోమటిచేనులోని రాంసాయిమందిర్‌లో ఘనంగా నిర్వహించారు. నగర సంకీర్తన నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యసాయి చెప్పిన శాంతి మార్గాన్ని అనుసరించి అందరు ప్రపంచ శాంతికి కృషి చేయాలన్నారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సర్వే సాకుతో ఎన్నాళ్లు..



- మోకాపై ఒకరు ..రికార్డుల్లో మరొకరు..
- ఇష్టారీతిన వ్యవహరిస్తున్న రెవెన్యూ శాఖ
- ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయ్యేదెప్పుడో...

భీమారం, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతిలో భీమారం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. దీంతో మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ఏళ్లుగా పేరుకుపోయిన భూ సమస్యలన్నింటికీ ఇక పరిష్కారం లభిస్తుందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే భీమారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబరు 21, 181, 138, ఆర్కపల్లిలోని సర్వే నెంబరు 87లో, పోతనపల్లిలోని సర్వే నెంబరు 285లో, పోలంపల్లిలోని సర్వే నెంబరు 384లో, వివిధ గ్రామాల్లో ఉన్న సర్వే నెంబర్ల రైతులకు ఇక న్యాయం జరుగుతుందని తమ భూ సమస్యలకు పరిష్కారం లభించనుందని ఆశపడ్డారు. కానీ ప్రస్తుతం అధికారులు చేస్తున్న ఆలస్యం వల్ల అది కార్యరూపం దాల్చడం లేదు.

గ్రామాల్లో భూ భారతి గ్రామసభలను నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల రైతులు భూ సమస్యల కోసం 2148 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో సాదాబైనామా దరఖాస్తులు దాదాపు వెయ్యి వరకు వచ్చాయి. కొన్ని దరఖాస్తులు అసైన్డ్ భూములవి అయితే కొన్ని సాదాబైనామాకు చెందినవి మరి కొన్ని దరఖాస్తులు ఇనాం భూములకు సంబంధించినవి ఉన్నాయి. భూ భారతి గ్రామాల్లో రైతుల సమస్యలను అధికారులు పరిష్కరించాల్సి ఉన్నా అధికారులు అలసత్వం వహించడంతో రైతులు తమ సమస్యలకు ఎప్పుడు పరిష్కారం లభిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భూముల హద్దులు తేలేదెప్పుడో

భీమారం మండలం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కావడంతో రైతుల్లో తమ భూములకు మహర్దశ వస్తుందని కలలు కన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ సైతం మండల వ్యాప్తంగా ఉన్న 18 రెవెన్యూ గ్రామాల్లో సుమారు 25 రోజుల పాటు గ్రామసభలను నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మోకా మీద ఎవరున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో అత్యంత సమస్యగా ఉన్న సర్వే నెంబరు 21లో 80 ఏళ్ల నుంచి దళిత రైతులు సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.

భూభారతిలో మండల సర్వేయర్లు బృందాలుగా ఏర్పడి ఎంజాయ్‌మెంట్ సర్వేలు చేయాలని, రైతులు మోకాపై ఉన్నా రికార్డుల్లో లేనందున ఇబ్బందులు పడుతన్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతో స్పందించిన కలెక్టర్ మండల సర్వేయర్‌ను ఎంజాయ్‌మెంట్ సర్వే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఎంజాయ్‌మెంట్ సర్వే చేశారు. కానీ రోజులు గడుస్తున్నా సర్వే రిపోర్టులు ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులకు అందించక పోవడం గమనార్హం. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారం అవుతుందని ఆశ

పడ్డాను తైదల కొమురయ్య, రైతు భీమారం

నాకు భీమారం శివారులోని భూమిలో 80 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. ఆ కాలంలో నా తండ్రి మూడున్నర ఎకరాలను సాగు చేసుకున్నాడు. గతంలో భూమి రికార్డుల్లో అయితే పన్నులు కట్టడం ఉండేది. మా తల్లిదండ్రులకు మేము ఏడుగురు సంతానం. మూడున్నర ఎకరాల భూమిలో ఒక ఎకరం మాత్రమే నా తండ్రి రికార్డుల్లో నమోదు చేయించి భూమిని అంతా సాగు చేసు కుంటున్నారు. కొందరు క్షేత్రస్థాయిలో భూమి లేకున్నా రెవెన్యూ రికార్డుల్లో భములను అధికారుల అండదండలతో రాయించుకుని ఇప్పుడు నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు రెవెన్యూ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు.

సర్వే రిపోర్టు ఇంకా అందలేదు ..

సదానందం, భీమారం, తహసీల్దార్

ఎంజాయ్‌మెంట్ సర్వే రిపోర్టు ఇప్పటి వరకు నాకు అందలేదు. భీమారం మండలం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైంది. దీంతో మండలంలోని గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించాం. భీమారం రెవెన్యూ గ్రామంలోని 21 సర్వే నెంబరులో సుమారు 280 ఎకరాల భూమి ఉంది. ఈ సర్వే నెంబరు అంతా కూడా అసైన్డ్ భూమి. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఎంజాయ్‌మెంట్ సర్వే అధికారుల ద్వారా చేయించాం. సర్వే రిపోర్టు అందగానే ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తాం. రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం.

సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

బెల్లంపల్లి,నవంబరు22(ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఉన్న గ్రామాల సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు శనివారం అధికారులు వెల్లడించారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఉన్న మండలాల పరిధిలో ఉన్న గ్రామాల రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 7 మండలాల్లో 114 సర్పంచ్ స్థానాలున్నాయి. ఇందులో 50చోట్ల జనరల్‌కు కేటాయించగా 26 చోట్ల ఎస్సీలకు అవకాశం దక్కింది. ఎస్టీలకు 20 స్థానాలు దక్కాయి. బీసీలకు 9 స్థానాలు దక్కాయి. బెల్లంపల్లి మండలంలో 17 గ్రామాలకు సర్పంచ్ స్థానాలకు ఇందులో బీసీలకు -2, ఎస్సీలకు-5, ఎస్టీలకు-2, జనరల్-8, కాసిపేట 22 సర్పంచ్ స్థానాలకు ఎస్సీలకు -1, ఎస్టీలకు-17, జనరల్ -4కాగా బీసీలకు అవకాశం దక్కలేదు. కన్నెపల్లి మండలంలో 15 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు -2, ఎస్సీలకు -4, ఎస్టీలకు -1, జనరల్ -8, తాండూర్ 15 స్థానాలకు గాను బీసీలకు -2, ఎస్సీలకు-3, ఎస్టీలకు -3, జనరల్ -7, నెన్నెల 19 స్థానాలకు గాను బీసీలకు అవకాశం దక్కలేదు. ఎస్సీలకు -6, ఎస్టీలకు -3, జనరల్ -10, భీమిని 12 స్థానాలకు గాను బీసీలకు -2, ఎస్సీలకు -3, ఎస్టీలకు -1, జనరల్-6, వేమనపల్లి మండలంలో 14 గ్రామాల సర్పంచ్ స్థానాలకు బీసీలకు-1, ఎస్సీ లకు-4, ఎస్టీలకు-2, జనరల్-7 రిజర్వేషన్లను సంబంధించి అధికారులు ప్రకటించారు.

తహసీల్దార్‌కు సన్మానం

మందమర్రిరూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి మండల తహసీల్దార్ సతీష్‌కుమార్ మంచిర్యాల జిల్లా టీజీటీఏ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా శనివారం కార్యాలయం అధికారులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలకు అందుబాటులో ఉండాలి

సీపీ అంబర్ కిషోర్ ఝూ



రికార్డులను పరిశీలిస్తున్న సీపీ అంబర్ కిషోర్ ఝూ

దండేపల్లి నవంబరు 22 (ఆంధ్ర జ్యోతి): ప్రజా భద్రతే లక్ష్యంగా ఎల్లప్పుడు పోలీసులు అందుబాటులో ఉంటూ ప్రజలకు భరోసా కల్పించాలని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ సిబ్బంది సూచించారు. శనివారం రాత్రి దండేపల్లి పోలీసుస్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసుస్టేషన్ తనిఖీలో భాగంగా సీపీ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, పనితీరు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కేసుల సంబంధించిన రికార్డులను తనిఖీ చేపట్టారు. కేసుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారా లేదా స్వయంగా కంప్యూటర్ వద్ద వెళ్లి పరిశీలించారు. పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. బహిరంగ ప్రవేశాల్లో మద్యంతాగే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. సీపీ వెంట డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్సైలు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక



కుస్తీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపల్, పీఈటీలు

లక్షెట్టిపేట, నవంబరు, 22(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకులంకు చెందిన ఆరుగురు విద్యార్థినిలు రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ రమాకళ్యాణి శనివారం తెలిపారు. ఈనెల 4వ తేదీన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కుస్తీ పోటీల్లో అండర్-17 విభాగంలో లక్షెట్టిపేట గురుకులానికి చెందిన భువనేశ్వరి, అక్షర, హారిక, స్వర్ణలత, పావని, వర్శిత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఈనెల 24నుండి హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రిన్సిపల్ పీఈటీలు రమాదేవి, మమత అభినందిచారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

మందమర్రిరూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే అండర్ 17 విభాగంలో పొన్నారంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థి దుర్గ ప్రసాద్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో దత్తుమూర్తి తెలిపారు. ఇటీవల ఉట్నూరులో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో దుర్గ ప్రసాద్ ప్రతిభ కనబర్చాడన్నారు. ఈ నెల 23 నుంచి 25 వరకు యాదాద్రిభువనగిరిలో జరిగే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటాడన్నారు. విద్యార్థిని ప్రిన్సిపల్ రాఫిల్‌రెడ్డి, పీడీ పాశం శ్రీనివాస్, పాఠవాల చైర్మన్ సుమలత, లింగయ్య అభినందించారు.

దండేపల్లి : దండేపల్లి మండలం కన్నెపల్లి మదర్ థెరిసా పాఠశాలకు చెందిన ఎం. సాత్విక్, పి నైతికలు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటిలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ అనూప్ జార్జి, మేనేజర్ షైన్, కరస్పాండెంట్ లింటో, పీఈటీ దీపిక, పవన్‌లు తెలిపారు. ఈనెల 23, 24తేదీలో హైదరాబాద్‌లో జరిగే రెజ్లింగ్ కుస్తీ రాష్ట్రస్థాయి పోటీలో వీరు పాల్గొంటారు.

బెల్లంపల్లి: అండర్-19 రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు కాసిపేట తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్ తెలిపారు. పి. అనిల్, శ్రీకాంత్‌లు క్రీడల్లో ప్రతిభ చాటి ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జాతీయ స్థాయిలో రాణించాలని పేర్కొన్నారు. అనంతరం ఎంపికైన క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా సెక్రటరీ బాబురావు, పీడీ హరీశ్, పీటీ రాజేందర్‌లు పాల్గొన్నారు.

పీఆర్సీ సాధనకు అధికారుల ఆందోళన బాట

ఈ నెల 24 నుంచి సింగరేణి అధికారుల నిరాహార దీక్ష

జైపూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి కాలరీస్‌లో ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలకే తలమానికంగా సింగరేణి సత్తా కొనసాగడానికి కారకులైన సింగరేణి అధికారులు అసంతృప్తి తో రగిలిపోతున్నారు. ఏడాది కాలంగా సింగరేణి యా జమాన్యాన్ని వేతనాల్లో భాగంగా పీఆర్‌సీ చెల్లింపులు జరపాలని కోరుతున్నా హైకోర్టు ఆదేశించినా రాష్ట్ర ప్రభుత్వం పెడ చెవిన పెడు తుండడంతో గత్యంతరం లేక ప్రత్యక్ష ఉద్య మాలకు పూనుకోవాలని సింగరేణి అధికారుల సంఘం నిర్ణయించింది. సీఎండీ హామీ ఇచ్చి మూడు నెలలు దాటుతున్నా సింగరేణి యాజమాన్యం కానీ, రాష్ట్ర ప్రభుత్వంలో కానీ ఉలుకు పలుకు లేకపోవడం, పీఆర్‌సీ ఊసెత్తకపోవడంతో సింగరేణి వ్యాప్తంగా రెండవ దశ ఆందోళనలకు దిగాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సీఎంవోఏఐ) సింగరేణి విభాగం పిలుపునిచ్చింది.. ఫలితంగా రెండు రోజులుగా సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో అధికారులు, స్థానిక జనరల్ మేనేజర్‌లకు, ఉన్నతాధికారులకు డిమాండ్ల సాధన కోసం ప్రత్యక్ష ఆందోళనలకు పూను కుంటున్నట్లు వినతి పత్రాలు, ఆందోళనల నోటీసులు సమర్పించారు.



ఎస్టీపీపీ ఈడీకి వినతి పత్రం ఇస్తున్న సీఎంవోఏఐ నాయకులు

దీక్షలకు సిద్ధం

రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం అధికారుల సమస్యలను పట్టించుకో వడం లేదని ఈ నెల 24 నుంచి అన్ని ఏరియాల్లో నిరాహార దీక్షలు ప్రారంభించాలని అధికారుల సంఘం నిర్ణయించింది. డిసెంబరు 1 నుంచి సింగరేణి వ్యాప్తంగా వర్క్ టూ రూల్‌పాటించాలని నిర్ణయించింది. గత ఆర్థిక సంవత్సరం లాభాల్లో 40 వేల మంది కార్మికులకు 33 శాతం వాటాగా రూ. 796.05 కోట్లు స్పెషల్ ఇన్సెంటీవ్‌గా 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు రూ. 5 వేల చొప్పున ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న 2300 మంది అధికారులకు ఏళ్ల తరబడి పీఆర్‌సీ చెల్లించకపోవడంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల సంఘం డిమాండ్‌లు

కోలిండియా అనుబంధ బొగ్గు గనుల్లో అధికారులకు వేతనాల్లో భాగంగా చెల్లించిన పీఆర్‌సీలు సింగరేణిలో కూడా వెంటనే చెల్లించాలని కోరుతున్నారు. 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల పీఆర్‌సీలు చెల్లించాలని, 2007-08 నుంచి 2013-4 వరకు పీఆర్‌సీ బకాయిలు విడుదల చేయాలని, కార్మికుల మాదిరిగా తమ క్వార్టర్లు నివాసాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని, కార్మికుల పిల్లల మాదిరిగా తమ పిల్లలకు కూడా ఐఐటీ, ఐఐఎంలలో చదువుతున్న వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయాలని, ప్రమోషన్‌ల పాలసీని పారదర్శకంగా చేపట్టాల ని సింగరేణి అధికారులు కోరుతున్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని అధికారుల సంఘం వెల్లడించింది.

రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకులకు గాయాలు

హాజీపూర్, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేంపల్లి మేకల మండి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకులు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లక్షెట్టిపేట నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న బొలేరో వాహనం వేంపల్లి మేకల మండి వద్ద సడెన్ బ్రేక్ వేయడంతో వెనుక నుంచి స్కూటీపై వస్తున్న తల్లి కొడుకులు ఎన్నం భాగ్యలక్ష్మి, శ్రవణ్‌లు బొలేరోను డీకొని తీవ్రంగా గాయపడ్డారు. వారితో పాటు స్కూటీ పై ఉన్న పాపకు ఎలాంటి గాయాలు కాలేదు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సాంకేతిక విజ్ఞానం పెంపొందించుకోవాలి

మంచిర్యాల క్రైం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సాంకేతిక విజ్ఞానం పెంపొందించుకోవాలని, అందుకోసం తాము కృసి చేస్తున్నట్లు సేవా భారతి సభ్యులు కిషోర్ అన్నారు. శనివారం మండలంలోని ముల్కల్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సేవా భారతి ఆద్వర్యంలో పలు ఐటీ కంపెనీల సహకారంతో ఐదు లాప్టాప్‌లు, ఒక ఎల్ఈడీ స్క్రీన్‌ను అందించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 12 పాఠశాలలో సేవా భారతి ఆధ్వర్యంలో డిజిటల్ ల్యాబులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కంప్యూటర్ బోదనకు ఒక ఇన్‌స్ట్రక్చర్‌ను కూడా నియమించనున్నామన్నారు. ప్రధానోపాధ్యాయులు రాజేషం ఉన్నారు.

రిజర్వేషన్ జీవో దహనం

మంచిర్యాల క్రైం, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం 50 స్థానిక ఎన్నికల కోసం విడుదల చేసిన జీవో కాపీని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు నోముల శ్రీనివాస్, గజెల్లి వెంకన్న, చంద్రగిరి చంద్రమౌళి, కర్రె లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



రిజర్వేషన్ జీవో కాపీని దహనం చేస్తున్న బీసీ నాయకులు

కేంద్రం లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

లక్షెట్టిపేట, నవంబరు, 22(ఆంధ్రజ్యోతి): కేంద్రం అమలుకు జారీ చేస్తున్నటువంటి లేబర్‌కోడ్స్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేసారు. శనివారం పట్టణంలోని ఊత్కూర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు కార్మికులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను రద్దు చేసి కార్పోరేట్ సంస్థలకు, పెట్టుబడి దారులకు లాభం చేసే విధంగా చేస్తుందని మండిపడ్డారు. కేంద్రంలో బీజేపీ చేసి కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పుకొడతాం అని డిమాండ్ చేసారు. కేంద్రం వెంటనే హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం కార్మికులకు వ్యతిరేకంగా చేపట్టే ప్రతీ ఒక్క విషయంలో సీఐటీయూ కార్మికుల పక్షాన ముందుండి పోరాటం చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, కార్మికులు రమేష్, రాజన్న, మల్లయ్య, సత్తన్న, శ్రీను, సత్తయ్య, రవి ఉన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్ : కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కార్మికవ్యతిరేక బ్రిటీష్ కాలం నాటి నల్ల చట్టాలను కార్మిక వర్గంపై ప్రయోగించేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. లేబర్ కోడ్‌ల రద్దు కోసం కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు జైపాల్‌సింగ్, గొడిసెల శ్రీహరి, చందు, వెంకటేష్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.



లక్షెట్టిపేటలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

జల సంరక్షణలో జిల్లా టాప్..

(5వ పేజీ తరువాయి)

హెచ్చుతగ్గులను చూపుతుండటంతో కేంద్ర ప్రభుత్వ జలశక్తి అభియాన్ కింద జల సంరక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. పై రెండు శాఖల ప్రణాళికలో భాగంగా చెక్ డ్యామ్‌లు, ఊట కుంటలు, సాగునీటి కాలువల మరమ్మతు, ఎత్తు ప్రాంతాల్లో నేల తేమ పరిరక్షణ పనులు, నీటి నిల్వ కందకాల తవ్వకం, తదితర 13 రకాల పనులను చేపట్టడంతో సత్ఫలితాలను ఇచ్చి జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపును తెచ్చింది.

జిల్లాలో చేపట్టిన పనుల వివరాలు....

జల సంచయ్, జన్ భాగీరథీ కార్యక్రమం కింద జిల్లాలో మొత్తం 83,703 పనులు చేపట్టారు. వాటిలో వ్యక్తి గత ఇంకుడు గుంతలు 43,545, సామూహిక ఇంకుడు గుంతలు 5372, రూఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ (వర్షపు నీటిని నిల్వ చేయడం), 265 బోర్‌వెల్ రీచార్జ్ స్ట్రక్చర్స్, 23,589 పెర్కొలేషన్ ట్యాంక్స్ (వర్షపునీరు అక్కడికక్కడే నిలిచి ఉండే విధంగా), 7421 చిన్న తరహా నీటి కుంటల నిర్మాణం, 4018 ట్రెంచ్‌ల నిర్మాణం ద్వారా భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి, అమలు చేయడంతో జిల్లాలో లక్ష్యం నెరవేరింది.

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వేమనపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ జడ్పీటీసీ సంతోష్ కుమార్ అన్నారు. శనివారం వేమనపల్లి మండలంలోని నీల్వాయి ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 9లక్షల 96వేల చేప పిల్లలను నీల్వాయి ప్రాజెక్టులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందశాతం సబ్సిడీతో ఈ చేప పిల్లలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. చేప పిల్లలు ఎదిగి మత్స్యకారులకు ఆదాయం లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాబీర్ అలీ, ముల్కల్ల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ లింగాగౌడ్, మాజీ సర్పంచ్‌లు తోకల రాంచందర్, మధు, పాల్గొన్నారు.

ఇందిరా మహిళ శక్తితో ఆర్థికంగా ఎదగాలి



దండేపల్లిలో చీరలు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ ప్రేమ్‌చందు

దండేపల్లి నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర మహిళ శక్తి అనే ప్రత్యేక కార్యాచరణను సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టారని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు అన్నారు. ఇందిర మహిళ శక్తి సంబరాల్లో భాగంగా శనివారం శ్రీలక్ష్మి మండల సమ్మైఖ్య సంఘం ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలోని 1046 ఎస్‌హెచ్‌జి ఎస్ సంఘాలోని 11499 మందిమహిళలకు మంజూరైన చీరలను దండేపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, జిల్లా సమ్మైఖ్య అధ్యక్షురాలు అల్లంల అనితతో కలిసి పంపిణీ చేశారు.

మందమర్రిరూరల్ : ఇందిర మహిళ శక్తి చీరలను ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్‌కుమార్ పంపిణీ చేశారు. మండల సమాఖ్య ఎంఎస్ఓబీలు అనిత, సుమలత, ఏపీఎం చంద్రశేఖర్, పాల్గొన్నారు.

భీమారం : మండల కేంద్రంలో ఇందిర మహిళ శక్తి చీరలను శనివారం డీఆర్‌డీవో కిషన్ మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

కోటపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఐకేపీ సంఘాల మహిళలకు ఇందిరమ్మచీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ఉమారాణి, ఎంపీవో అక్తర్ మొహియోద్దీన్, ఆర్ఐ శ్రీనివాస్, పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు ఇవ్వాలి

జన్నారం, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని 72, 73, 74 సర్వే నెంబర్‌లో గల మూడెకరాల భూమిని నిరుపేద కుటుంబాలకు పంచాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి శనివారంగ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేతావత్ రాందాస్ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్ లో గల భూమిని కొంత మంది నాయకులు కబ్జా చేసేందుకు చూస్తున్నారని వెంటనే పేద లకు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, శంకర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



- అనుమతుల్లో జాప్యంతో ఏళ్ల తరబడి ఆగుతున్న పనులు
- ఒర్రెలు, వాగులపై వంతెనలు, రోడ్లు లేక ప్రజల అవస్థలు
- దశాబ్దాలుగా తప్పని ఇబ్బందులు
- అభివృద్ధికి నోచుకోని మారుమూల ప్రాంతాలు

అటవీ.. అడ్డంకి



గుంతలమయమైన సలుగుపల్లి-పెంచికలపేట రోడ్డు(ఫైల్)

బెజ్జూరు, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు పనులకు అటవీశాఖ అనుమతులు అడ్డంకిగా మా రాయి. దీంతో రోడ్లు, వంతెనలు లేక ఎన్నో ఏళ్ల గా అభివృద్ధికి దూరంగా ఉంటున్నారు. గతంలో ఆయా గ్రామాల్లో వంతెనలు, రోడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టలేదు. రోడ్ల నిర్మాణాలతో అడవులు అంతరించి పోతా యని అభివృద్ధి పనులకు అటవీశాఖ కొర్రీలు పెట్టింది. గ్రామీణ ప్రాంతాలకు రవాణా సౌకర్యం మెరుగుపర్చడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తున్నా అటవీశాఖ అనుమతులు లేక ఒక్క అడుగు ముందుకు కదలడం లేదు. వర్షాకాలంలో గిరిజనులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపుతున్నా పరిస్థితుల్లో మార్పు లేదు.

దిందా వాగుపై..

చింతలమానేపల్లి మండలంలోని దిందా వాగుపై వంతెన నిర్మాణానికి 2017లో ప్రభుత్వం రూ.3 కోట్లు మంజూరు చేసింది. అనుమతులు లేక వంతెన పనులు ప్రారంభం కాలేదు. ఇటీవల వాగుపై వంతెన నిర్మాణానికి అటవీ అనుమతులు వచ్చాయని చెబుతున్నా ఇప్పటికి పనులు చేపట్టలేదు. బెజ్జూరు మండలంలోని పాపన్‌పేట నుంచి పెంచికలపేట మండలంలోని కమ్మర్‌గాం మీదుగా మొర్లిగూడ వరకు రోడ్డు నిర్మాణాలకు రూ.36కోట్లు మంజూరు చేయగా, టెండర్లు సైతం పూర్తి కాగా అటవీ అనుమతులు లేవన్న కారణం తో పనులు చేపట్టలేదు. దహెగాం మండలంలోని మొట్లగూడ-ఖర్జీ గ్రామానికి అప్పటి ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసింది. దీనికి కూడా అనుమతులు లేక రోడ్డు పనులు ఆగిపోయాయి. అలాగే బెజ్జూరు మండలంలోని సోమి ని-తలాయి మీదుగా మొర్లిగూడకు రూ.18కోట్లు, దహెగాం మండలంలోని పార్వతిపేట-చిన్నగుడిపేట మధ్య కొంత మేర బీటి పనులు చేపట్టగా అనుమతులు లేక అర్ధంతరంగా నిలిచింది. వాంకిడి మండలం నుంచి కాగజ్‌నగర్ మండలంలోని మాలిని మీదుగా సిర్పూర్(టి) వరకు నిధులు మంజూరు చేయగా అటవీ అనుమతుల కారణంగా పనులు నిలిచిపోయాయి. తిర్యాణి మండలం లోని మాణిక్యాపూర్-మంగి రహదారి నిర్మాణానికి సింగరేణి యాజమాన్యం భూనిర్వాసితుల కోసం రహదారుల అభివృద్ధి కోసం నిధులు కేటాయిం చగా, మూడు కిలమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తికా గా మిగితా పనులు నిలిచిపోయాయి. తిర్యాణి మండలం రొంపల్లి-గుండాల రోడ్డు నిర్మాణానికి 2011లో రూ.5 కోట్లను మంజూరు చేయగా, ఐటీడీఏ ఆద్వర్యంలో ఈ పనులు చేపట్టగా వంతెన పనులు పూర్తికాగా అటవీ ప్రాంతంలో అనుమతులు లేవన్న కారణంతో పనులు నిలిపి వేశారు.

పీఎంజీఎస్‌వై కింద..

బెజ్జూరు మండలంలోని మొగవెల్లి-గూడెం గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి 2014లో పీఎంజీఎస్‌వై పథకంలో రూ.6.65కోట్లు మంజూరు చేశారు. ఈ నిధులతో ఇప్పటికి రెండు వంతెనలు, ఏడు కల్వర్టులు పూర్తి చేశారు. అప్పట్లో రోడ్డు నిర్మాణం కోసం కంకర వేశారు. అనుమతులు లేవన్న కారణంతో అటవీ అధికారులు పనులను అడ్డుకున్నారు. దీంతో అప్పట్లో కంకర వేసిన రోడ్డుపైనే రాకపోకలు కొనసాగిస్తున్నారు. అదే విదంగా సుశ్మీర్-కుశ్నపల్లి గ్రామాల మధ్య రెండు ఒర్రెలపై వంతెనల నిర్మాణాలకు రెండు వంతెనల నిర్మాణం కోసం రూ.4.25మంజూరు చేసింది. పనులను ప్రారంభ దశలోనే అటవీ అధికారులు అడ్డుపడ్డారు. దీంతో పనులు ముందుకు సాగడం లేదు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధి పనులు ముందుకు సాగకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం అష్టకష్టాలు పడుతున్నారు. సలుగుపల్లి- పెంచి కలపే గ్రామాల మధ్య రహదారి నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరు చేసినా పనులు సాగడం లేదు.

వచ్చిన నిధులు వెనక్కి..

జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తర్వాత రోడ్లు, వంతెనలు చేపట్టని కారణంగా వచ్చిన నిధు లను వెనక్కి మల్లించాయి. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. గ్రామా లకు రోడ్లు, వంతెనల కోసం నిధులు మంజూరు అయ్యాయని ప్రజలు సంతోష పడ్డా పనులు చేయని కారణంగా ఇక్కట్లు తప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పనులు చేయక, మరోవైపు అటవీ అనుమ తులు రాక ఎన్నో దశాబ్దాలుగా బాహ్యప్రపంచానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందిం చి రోడ్లు, వంతెనల నిర్మాణాలకు చర్యలు తీసుకో వాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు..

\- పాల్వాయి హరీష్‌బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే



మారుమూల గ్రామాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా రోడ్లు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, బాలింతలు, రోగులు వైద్యం కోసం వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. అటవీ గ్రామాల్లో రోడ్లకు స్టేజ్-2లో ఇబ్బందులు తలెత్తుతు న్నాయి. పరివేష్ పోర్టల్‌లో రోడ్లకు సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణాల్లో ఎంతమేర అటవీ ముంపుకు గురవుతుందో ఆయా శాఖలు అటవీ శాఖకు నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. రోడ్లకు సంబంధించిన నష్టపరిహారం చెల్లిస్తే అనుమతులు కోసం కృషి చేస్తాం.

డీసీసీ అధ్యక్షురాలిగా ఆత్రం సుగుణ



ఆత్రం సుగుణ

ఆసిఫాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): డీసీసీ అధ్యక్షురాలిగా ఆత్రం సుగుణను నియమిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలకు మొత్తం 36 మంది డీసీసీ అధ్యక్షులను నియమిస్తూ ఏఐసీసీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కుమరం భీం డీసీసీ అధ్యక్షురాలిగా ఆత్రం సుగుణను నియమించారు. డీసీసీ అధ్యక్ష పదవి కోసం జిల్లా నుంచి 32 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఏఐసీసీ పరిశీలకులు డాక్టర్ నరేష్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్, జ్యోతి, అనిల్‌కుమార్ గతంలో జిల్లాలో పర్యటించి అధ్యక్ష పదవి అభ్యర్థి నియమాకంపై ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఆరుగురు అభ్యర్థులతో కూడిన జాబితాను టీపీసీసీకి అందజేశారు. అక్కడి నుంచి ముగ్గురు పేర్లతో కూడిన జాబితాను ఏఐసీసీకి పంపించారు. ఈ నేపథ్యంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యాప్తంగా డీసీసీల తుది జాబితాను ప్రకటించడంతో కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా ఆత్రం సుగుణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆత్రం సుగుణ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్‌సభ నభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఓటమి పాలయారు. ప్రస్తుతం ఆమె టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. తాజాగా కాంగ్రెస్ అధిష్ఠానం ఆత్రం సుగుణను డీసీసీ అధ్యక్షురాలిగా నియమించింది.

ఎస్పీగా నితికా పంత్ బాధ్యతల స్వీకరణ



నితికా పంత్

ఆసిఫాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆసిఫా బాద్ జిల్లా ఎస్పీగా నితికా పంత్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం బాధ్యతలు చేపట్టగా జిల్లా పోలీసు అధికారులు, ఇబ్బంది ఘన స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలను చట్ట పరంగా పరిష్కరించడంలో పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. నిషేధిత మత్తు పదార్థాలు, అక్రమ కార్యకలాపాలు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమన్నారు. సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకుని వ్యక్తిగత, మత పరమైన దూషణలు చేయడం, తప్పుడు ప్రచారం చేయడం, విద్వేష పూరిత వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలపై చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో శాంతి భద్రతలు దెబ్బతి నేలా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నితికా పంత్ గతంలో సంగారెడ్డి ఏఎస్పీగా, మేడ్చల్ డీసీపీగా, హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, ఆదిలాబాద్ బెటాలియన కమాండెంట్‌గా విధులు నిర్వహించి జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

రాజ్యాంగ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ

సిర్పూర్(టి), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శనివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించే 76వ రాజ్యాంగ దినోత్సవం పోస్టర్లను తహసీల్దార్ రహీముద్దీన్ ఆవిష్కరించారు. రాజ్యాంగ దినోత్సవంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఏపీఎం మహేష్, అనిల్ కుమార్, రాజు, మాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలి

సిర్పూర్(యు), నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): పీఎం శ్రీ పాఠశాలల విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని పీఎం శ్రీ పాఠశాలల రాష్ట్ర కన్సల్‌టేంట్ రకుల్ ప్రిత్ అన్నారు. మండల కేంద్రంలో గల పీఎం శ్రీ పాఠశాల ఆదర్శ పాఠశాలను శనివారం తనికీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ రాజీవ్, పుల్లేటి శ్రీనివాస్, జావిద్, ఎంఈవో సుధాకర్, ప్రిన్సిపాల్ వెంకట్‌స్వామి పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల అమలును విరమించుకోవాలి

ఆసిఫాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కార్మికులను హక్కులను హరించే నాలుగు కోడ్ల అవలుకు కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నోటిఫికేషన్‌ను వెంటనే ఉపసంహకరించుకోవాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వేతన కోడ్, పారిశ్రామిక సంబందాల కోడ్, సామాజిక భద్రతా కోడ్, వృత్తి పరమైన భద్రత, ఆరోగ్య, పని పరిస్థితుల కోడ్ అమలుకు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాజేందర్, కృష్ణమాచారి, శ్రీకాంత్, రాజు, సమ్మయ్య, శంకర్, మాయ, సుగుణ, ప్రభాకర్, మాన్కు, దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

కాగజ్‌నగర్ టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్‌లోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో శనివారం జరిగిన యూనియన్ జిల్లా మొదటి మహాసభకు హాజరై ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాల్సిందేనన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం ఏపీ రాష్ట్రంలో ఇస్తున్నట్లు రూ. 24500 ఇవ్వాలని ఈ మహాసభలో తీర్మానించామన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతనాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైతే మరో పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముంజం శ్రీనివాస్, రాజేందర్, ఉపాధ్యక్షుడు చారి, శంకర్, సమ్మయ్య, రాజు, సంధ్య, శోభ, లక్ష్మి పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



జైనూర్ మండలం రాసిమెట్టలో సభ్యత్వ నమోదు చేపడుతున్న నాయకులు

జైనూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని టీఎస్‌టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ అన్నారు. జైనూర్ డివిజన్‌లోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో శనివారం టీఎస్‌టీడబ్ల్యూటీయూ సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా నిరంతం కృషి చేస్తుందన్నారు. జిల్లా మహిళా కార్యదర్శి దుర్వ శైలజ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులు వంద శాతం మాత్ర సంఘంలో సభ్యత్వాలు నమోదు చేసుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి కుడిమెత అనంత్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ఉయిక శంకర్, సభ్యులు చాహకటి శ్యాంరావ్, ప్రేందాస్, లక్ష్మి, పంచపూల, లక్ష్మీనారాయణ, మోహన్, అనిత, గజానంద్, గణపత్, విజేందర్, ఘాగ్య, బుచ్చిరాం, పార్తిరాం, గణపత్ తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయమని టీఎస్‌టీడబ్ల్యూ టీయూ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ రవీందర్ అన్నారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులతో మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి కుడిమెత అనంత్ పార్వతి, వసంత్‌రావు పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోడి, హట్టి, అనార్‌పల్లి గ్రామాల్లో శనివారం టీఎస్‌టీడబ్ల్యూటీయూ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని గుండి రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన రెండు ట్రాన్స్‌ఫార్మర్లు మార్చడానికి ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీరాజం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని గుండిరోడ్, సాయినగర్, వాసవి పంక్షన ఏరియా, రాజంపేట, టీఆర్ నగర్, జంగంవాడ, సాయిబాబా టెంపుల్ వెనక వైపు, పొట్టి శ్రీరాములు చౌక్, అక్షర రెస్టారెంట్ మెయిన రోడ్డులో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెఇపారు.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలి

ఆసిఫాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం గెర్రె గ్రామంలో కుల దురాహంకార హత్యకు గురైన శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి శ్రావణిను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకరమంలో ప్రజా సంఘాల నాయకులు రవికుమార్, సైలాబ్‌బాబు, రాజన్న, మల్లయ్య, దినకర్, కార్తీక్, అశోక్, మాలశ్రీ, రాజు, రాజేందర్, కృష్ణమాచారి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

- ఆసిఫాబాద్‌రూరల్, (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న కోర్రెంగా బాపురావు, ఆత్రం పవనకుమార్‌లు తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లాలోని పంతగి జేపీఎస్‌ఎస్ పాఠశాలలో ఈ నెల 23 నుంచి 25 వరకు నిర్వహించే బాలుర అండర్-17 ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కనక ఖర్సు, పీడీ హీరాబాయి తెలిపారు.
- కౌటాల, (ఆంధ్రజ్యోతి): ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కార్తీక్, అక్షయ్, అజయ్, కార్తీక్ ఎంపికైనట్లు పీడీ హరికృష్ణ, ప్రధా నోపాధ్యాయుడు నారాయణసింగ్ తెలిపారు.
- కౌటాల, (ఆంధ్రజ్యోతి): కౌటాల బస్టాండ్ ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని తక్షణమే తొలగించాలని మాలి సంఘం నాయకులు శనివారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండెపల్లి గ్రామానికి చెందిన మడావి రాంజీరావు- వనిత దంపతుల రెండో కుమార్తె మడావి కావేరి ఒడిశాలో నిర్వహించిన అండర్-19 జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. ఈ నెల 12 నుంచి 16 వరకు ఒడిశాలో నిర్వహించిన పోటీల్లో కావేరి పాల్గొని ప్రతిభ చాటింది.

కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అవస్థలు

కాగజ్‌నగర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర అవస్థలు పడతున్నారని బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసిఫాబాద్ జిల్లా వాహన యాజమానుల సంఘం నాయకులతో కలిసి ఆర్టీవో కార్యాలయ అధికారుల వేధింపులపై ఫిర్యాదు చేశామని అన్నారు. కుమరం భీం జిల్లాలో ఆర్టీవో అధికారుల ధన దాహానికి అడ్డు, అదుపు లేకుండా పోయిందన్నారు. . ఈ కార్యాలయంలో ఒక్కో పనికి ఒక్కో రేటు విధించారని అన్నారు. ఎంవీఐ చట్టంలోని లేని ధరల పట్టికను చూపెట్టి దాని ఆధారంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. ఏజెంట్లు రాకుండా జాగ్రత్త పడుతూ దోచుకుంటున్నారని అన్నారు. మూడేళ్ల క్రితం నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇంత వరకు కేటాయించలేదన్నారు. సిర్పూరు ఎమ్మెల్యే హరీష్‌బాబు కాంట్రాక్టర్ల నుంచి తొమ్మిది శాతం కమిషన్ డిమాండు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు లెండుగురే శ్యాంరావు, కొంగ సత్యనారాయణ, అంజన్న, మినాజ్, రాజు, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లపై అధికారుల కసరత్తు



గోవింద్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం

ఆసిఫాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీల ఎన్నికల రిజర్వేషన్లపై అధికారులు కసరత్తులు చేపడుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల రిజర్వేషన్‌లపై ప్రభుత్వం శనివారం జీవో విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలను ఖరారు చేస్తూ జీవో ఇచ్చింది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలను జారీ చేసింది. కులగణన ఆదారంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్ ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్డీవోలు సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేయనుండగా, ఎంపీడీవోలు వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. జిల్లాలో 335 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో 2, 874 వార్డులు ఉన్నాయి. జిల్లాలోని 15 మండలాల్లో మొత్తం 3,53,895 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,76,606 మంది పురుషులు, 1,77,26 9 మంది మహిళలు, 20 మంది ఇతరులు ఉన్నారు. జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే పంచాయతీలు, వార్డుల వారిగా ఓటరు జాబితాను ప్రకటించింది. ప్రభుత్వం తాజగా ఎన్నికల రిజర్వేష న్లపై జీవో విడుదల చేయడంతో సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల ఖరారుపై అధికారులు కసరత్తు ను వేగవంతం చేశారు. గతంలో బీసీలకు 42 శాతం ప్రతిపాదికంగా రిజర్వేషన్లు ఖరారు చేయగా జిల్లాలోని 335 గ్రామపంచాయతీలలో 198 ఎస్టీలకు, 32 ఎస్సీలకు, 67 బీసీలకు, 38 జనరల్ స్థానాలకు రిజర్వేషన్లను కేటాయించారు. అలాగే 2,874 వార్డు స్థానాలకు గాను 1,292 ఎస్టీలకు, 226 ఎస్సీలకు, 534 బీసీలకు, 822 జనరల్ స్థానాలకు రిజర్వేషన్లను గతంలో ఖరారు చేశారు.. తాజాగా ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం బీసీల రిజర్వేషన్ స్థానాలు తగ్గి జనరల్ స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఎస్టీ, ఎస్సీ స్థానాలు యధావిధిగానే ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో గతంలో రిజర్వేషన్ అనుకూలించిన స్థానాలలో మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి.